క్లుప్తంగా

గోదావరి ఒడ్డున సాహితీ సంగమం


పుస్తకం ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

ధర్మపురి: ధర్మపురిలోని గోదావరి ఒడ్డున సాహితీ సంగమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన రచయిత మాడిశెట్టి శ్రీనివాస్ గతంలో రచించిన 'నువ్వు నేను గోదారి' పుస్తకానికి ఆదరణ లభించింది. సోమవారం రెండో భాగాన్ని రచించి 'కాఫీ విత్ గోదారి' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పుస్తకాన్ని సోమవారం సాహితీ ప్రియుల సమక్షంలో ఆవిష్కరించారు. శ్రీనివాస్‌ను అభినందించారు. డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్.దినేష్, సీనియర్ కవులు, రచయితలు తదితరులున్నారు.

నృసింహుడిని దర్శించుకున్న డీఎస్పీ దంపతులు


డీఎస్పీకి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని సోమవారం జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దేవస్థానం పక్షాన సీనియర్ అసిస్టెంట్ అలువాలు శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదాలను అందజేసారు.

ఆలయాలు సంస్కృతీ సంప్రదాయాలకు నిలయాలు


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్: ఆలయాలు మన సంస్కృతీసంప్రదాయాలకు నిలయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ గోదాదేవి-రంగనాయకుల ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగాస్వామి, నాయకులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్

జగిత్యాలటౌన్: తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించనున్న మెగా రక్తదాన కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం జగిత్యాల పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేశుని శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, గుండి శ్రీనివాస్, శ్రీనివాసుల సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మేడిపల్లి: వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆదిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్‌క్లబ్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేడిపల్లి మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మేడిపల్లి: మేడిపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విన్నర్‌గా పోరుమల్ల గ్రామానికి చెందిన లెజెండ్స్ టీం గెలుపొందింది.హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో యువ టీంపై నాలుగు పరుగుల తేడాతో లెజెండ్స్ టీం విజయం సాధించింది. విన్నర్ టీంకి మెమొంటోతో పాటు రూ. పదివేల బహుమతిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, బలగం రాజేశ్, మకిలీ ఇజ్రాయిల్,తదితరులు పాల్గొన్నారు.


జగిత్యాలలో గోదా రంగనాథుల కల్యాణం


కోరుట్లలో..

ఘనంగా గోదాదేవి-రంగనాథుల కల్యాణం

జగిత్యాలటౌన్/కోరుట్ల/కోరుట్లరూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్/రాయికల్/కథలాపూర్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్: గోదాదేవీ రంగనాథుల కల్యాణం జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని ధరూర్ కోదండరామాలయం, కోరుట్ల శ్రీవేంకటేశ్వర ఆలయంలో, మెట్‌పల్లి పట్టణంలోని రామాలయంలో, పెగడపల్లి రాజరాజేశ్వర ఆలయంలో, ,కథలాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌లోని పలు గ్రామాల్లో గోదాదేవీ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.



రాయికల్ మండలం ఇటిక్యాలలో..


పెగడపల్లి రాజరాజేశ్వర ఆలయంలో..


మల్లాపూర్‌లో..


ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో..


కథలాపూర్‌లో గోదాదేవి కల్యాణంలో భక్తులు


మెట్‌పల్లిలో..

సామాజిక బాధ్యత మరువద్దు

జగిత్యాలటౌన్: పట్టణంలోని వాల్మీకి ఆవాసం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 32 ఏళ్ల క్రితం ప్రారంభించిన వాల్మీకి ఆవాసం ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఇక్కడ చదువు, సంస్కారం పొంది జీవితాల్లో స్థిరపడ్డ విద్యా ర్థులు సమాజానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చాలాకాలం తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆవాసంతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. తమకు పునర్జన్మ ప్రసాదించిన ఆవాసానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో క్షేత్రసేవా బారతి ఆవాసాల ప్రముఖ్ బూర్గుల రామాచారి, ఆవాసం అద్యక్ష,కార్యదర్శులు జిడిగె పురుషోత్తం, మదన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వాల్మీకి ఆవాసం పూర్వవిద్యార్థులు

ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు

పెగడపల్లి: ప్రజాస్వామ్యంలో దాడులు సరికావని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. పెగడపల్లిలో సోమవారం మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి కార్యాచరణ, ప్రణాళిక సమావేశంలో ప్రజలకు కావాల్సిన అభివృద్ధిపై చర్చించకుండా జగిత్యాల, హుజురాబాద్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, సంజయ్‌కుమార్ వ్యక్తిగతంగా దూషించుకోవడంతో వీరు ఎమ్మెల్యేలా? వీధి రౌడీల్లా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చు కోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలన్నారు. నాయకులు నైతిక విలువలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించాలే కానీ గెలిచాక పార్టీలు మారే సంస్కృతికి స్వస్తి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి, నాయకులు కూన కుమార్ పాల్గొన్నారు.

సోమేశ్వర దీక్షలు ప్రారంభం

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర ఆలయంలో సోమవారం అర్చకులు బల్యాపెల్లి ప్రభాకర్ శర్మ భక్తులకు సోమేశ్వర దీక్షధారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు సోమేశ్వర దీక్షను స్వీకరించి 41రోజుల పాటు స్వామి వారిని నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో కొలుస్తారని అన్నారు. కార్యక్రమంలో సోమేశ్వర దీక్ష గురుస్వామి బండారి రమేశ్, భక్తులు పాల్గొన్నారు.

సోమేశ్వర కొండ వద్ద అన్నదానం

మల్లాపూర్: మండల కేంద్రంలోని సోమేశ్వర కొండపై సోమవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మల్లాపూర్‌కి చెందిన చిప్ప శంకర్-లక్ష్మి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు గర్వకారణం

కథలాపూర్: పసుపు బోర్డు కేంద్రం నిజామాబాద్‌లో ఏర్పాటు ఈ ప్రాంత రైతులకు గర్వకారణమని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కథలాపూర్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో పసుపు పంట ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా సాగు చేస్తారన్నారు. పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడంతో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో పసుపు పంట సాగుచేసిన రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. పసుపు బోర్డు కోసం కృషి చేసిన ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అర్వింద్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సారంగాపూర్: బీర్‌పూర్ - జగిత్యాల రోడ్డులో బీర్‌పూర్ ఘాట్ ఎక్కే సమయంలో రోడ్డు వర్షపు నీటికి పక్కకు లోతైన కయ్యలు (కాలువలు)ఏర్పడ్డాయి. ఎదురెదురుగా వాహనాలు వస్తే ఈ కాలువల వలన ఒక వాహనానికి పక్కన మరో వాహనం సైడ్ ఇచ్చి వెళ్లడం కూడా కష్టంగా మారింది. వాహనదారుడు ఏ కొంత అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం పొంచి ఉన్నట్లే.. ఘాట్ ఎక్కే సమయంలో రోడ్డుకు ఇరువైపులా మట్టి నింపాలని వాహనదారులు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, ఏఈ, ఆర్అండ్‌బీ, సారంగాపూర్. సెల్ నంబర్: 7702353270



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

క్రికెట్ క్లబ్ టీంకు టీషర్ట్‌లు పంపిణీ


టీషర్ట్‌లు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ మహేశ్

కొండగట్టు: కొడిమ్యాల క్రికెట్ క్లబ్ టీం సభ్యులకు రూ.12వేల విలువగల టీషర్ట్‌లను, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ స్వంత డబ్బులతో సోమవారం అందజేశారు. కార్యక్రమం లో రాపర్తి లక్ష్మణ్, సామ సురేందర్ రెడ్డి,డేవిడ్ సన్, నాగార్జున, శేఖర్, నితిన్ రెడ్డి,చిరంజీవి, సురేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పతంగులు పంపిణీ

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాసవీ క్లబ్ సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి పతంగులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సిటీజన్ అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ఆఫీసర్ మనోజ్ కుమార్ ఎలిమెళ్ల, ఇంటర్నేషన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మానుక రాజేంద్ర ప్రసాద్, కొత్త సునీల్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న రవి

పెగడపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన ఉప్పు రవి-మమత దంపతులు రూ. 25 వేలు విరాళం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రవిని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ప్రచార కార్యదర్శి ప్రార్థసారథి, సభ్యులు శ్రీనివాస్‌రావు, సత్తయ్య, అర్చకులు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

కథలాపూర్: మండలంలోని పోతారంలో ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలను సోమవారం మట్టితో పూడ్చివేయించారు. పీసీసీ కార్యవర్గసభ్యుడు తొట్ల అంజయ్య రోడ్డుపై గుంతల వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుంతల్లో మట్టిని పోయించి ట్రాక్టర్‌తో చదును చేయించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం సంక్రాంతి


బహుమతులు అందిస్తున్న ఎస్సై

పెగడపల్లి: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతిబింబమని ఎస్సై రవికిరణ్ అన్నారు. మండలంలోని నందగిరి గ్రామంలో స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ తెలంగాణలో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల రాకేశ్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు నరెడ్డి రాజిరెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు


జగిత్యాలలో సాయినాథుని అలంకరణ


ఇటిక్యాలలో సాయి ఆలయంలో భక్తులు

జగిత్యాలరూరల్: పొలాస గ్రామ శివారులోని సాయిబాబా దేవాలయంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో..

రాయికల్: మండలంలోని ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయినాథునికి అర్చకులు శివ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. రాయికల్, మల్లాపూర్ మండలాలకు చెందిన వేలాది మంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేవారు.

శివభక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెగడపల్లి: మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారికి అభిషేకాలు, విశేషార్చనలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులను అన్నధానం చేశారు.

నేడు లలితమాత ఆలయంలో సుమంగళి నోములు

జగిత్యాలరూరల్: పొలాస గ్రామ శివారులోని లలిత మాత ఆలయంలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం లక్ష పసుపు కొమ్ముల సుమంగళి నోముల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు.

కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

రాయికల్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు పాటు, దాడిచేయడంతో ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనుచరులు సోమవారం రాయికల్ ఠాణాలో ఎస్సై సుధీర్ రావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, సింగిల్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కోల శ్రీనివాస్, పడిగెల రవీందర్‌రెడ్డి, గన్నె రాజిరెడ్డి, సామల్ల శ్రీను, బెజ్జంకి మోహన్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

కోరుట్ల రూరల్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో సోమవారం మాట్లాడారు. ఎన్నికల్లో తనను గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సానుభూతితో గెలిచిన కౌశిక్ రెడ్డి ఓ గుండాలా వ్యవహరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడటం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ, మండల అధ్యక్షుడు తిరుమల గంగాదర్, కొంతం రాజం, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ,నాయకులు

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనంపై ఫిర్యాదు

సారంగాపూర్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి, అతడి బొమ్మను చెప్పులతో కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకులు బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ల మధ్య జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే వర్గీయులు అనుచితంగా ప్రవర్తించారని, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి, దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నేరెల్ల సుమన్‌గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు తీసుకోవాలి

రాయికల్: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గౌరవాన్ని భంగం కలిగించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం రాయికల్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి చిత్రపటాన్ని అగౌరవ పర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, మండల అధ్యక్షుడు బర్కం మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందా జగన్నాథం మృతికి నివాళి


నివాళి అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ధర్మపురి: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్ర పటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. సంతాప సభను ఏర్పాటు చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చిలుములు లక్ష్మణ్, కట్ట లక్ష్మణ్, పారపెల్లి రాజమల్లయ్య, అరికెల్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత హర్షిత్ టీం

రాయికల్: పట్టణంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతగా హర్షిత్ టీం, రన్నర్‌గా అభయ్ టీంలు నిలిచాయి. ఈ సందర్భంగా వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్, శ్రీరామ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ సంజీవ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సంక్రాంతి వేడుకలు

జగిత్యాల: సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ అని ఆర్డీవో మధుసూదన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ఆర్డీవో హాజరై మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అందరూ కలిసి ఇలాంటి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ శ్రావణి, అలేఖ్య, విశ్వనాథం, ప్రకాశ్‌రావు, గణపతిరెడ్డి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ కన్వీనర్‌గా రాము

రాయికల్: ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ రాయికల్ మండల కన్వీనర్‌గా భూపతిపూర్‌కు చెందిన నలువాల రాము, కోకన్వీనర్‌గా రాయికల్‌కు చెందిన కుర్సెంగ ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ ఈదుల లక్ష్మణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నూతన నియామకం

పెగడపల్లి: ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కీచులాటపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల లక్ష్మణ్ నియామకమయ్యారు. ఈ మేరకు లక్ష్మణ్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త భాస్కర్ సోమవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.